https://teluguislam.net



# ఈ కష్టాలు ఎదుర్కొనేవారు షహీద్ (అమరవీరుని) పుణ్యం పొందుతారు

అల్లాహ్ తన విశ్వాసులైన దాసులపై చేసిన కరుణల్లో ఒకటి వారు అనారోగ్యానికి, కష్టాలకు గురి అయితే, వారు వాటిపై సహనం వహించినప్పుడు అల్లాహ్ వారి పాపాలను మన్నిస్తాడు, స్థానాలను పెంచుతాడు. వాటిలోనే కొన్నిటికి బదులుగా షహీద్ యొక్క పుణ్యం వారికివ్వబడుతుంది. ఇలా అని విశ్వాసి వాటిని కాంక్షించ కూడదు, అల్లాహ్ ను వాటి నుండి క్షేమమే కోరాలి. కొన్ని కష్టాల్లో మరియు వాటికి గురయినవారికి లభించే షహీద్ పుణ్యం గురించి సహీ హదీసుల ద్వారా రుజువైన కొన్ని ముఖ్య విషయాలు క్రింద తెలుపుబడుతున్నాయి.

## 1- ప్లేగ్ (మహామారి వ్యాధి)లో చనిపోవుట

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారని జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారుః

الفَارُّ مِنَ الطَّاعُونِ كَالفَارِّ مِنَ الزَّحفِ، وَمَنْ صَبَرَ فِيهِ كَانَ لَهُ أَجْرُ شَهِيد

**“ప్లేగ్ రోగం వ్యాపించిన స్థలం నుండి పారిపోయేవాడు యుద్ధ మైదానం నుండి పారిపోయే లాంటి వాడు, మరెవరయితే అందులో సహనం వహిస్తాడో అతనికి షహీద్ పుణ్యం లభిస్తుంది”.** (అహ్మద్ –అల్ ఫత్హుర్రబ్బానీ- 17/207, ఇబ్ను హుమైద్ 1118, షేఖ్ అల్బానీ సహీహుల్ జామి 4277లో సహీ అన్నారు).

## 2- తన ధనసంపదలను కాపాడుతూ చనిపోవుట

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పగా విన్నాను అని అబ్దుల్లాహ్ బిన్ **అమ్ర్** బిన్ ఆస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

https://teluguislam.net



مَنْ قُتِلَ دُونَ مَالِهِ فَهُوَ شَهِيد

తన సొమ్మును కాపాడుతూ హత్య చేయబడినవాడు షహీద్ (అమరమవీరుడు). (బుఖారి 2480, ముస్లిం 141).

అతను ఉల్లేఖించిన మరో హదీసులో ప్రవక్త ఇలా చెప్పారుః

مَنْ أُرِيدَ مَالُهُ بِغَيْرِ حَقٍّ فَقَاتَلَ فَقُتِلَ فَهُوَ شَهِيدٌ

**"ఎవరి సొమ్ము అక్రమంగా తీసుకొనబడుతుందో అందుకు అతను పోరాడాడో అందులో అతను హత్యచేయబడితే అతను షహీద్".** (తిర్మిజి 1430, అబూదావూద్ 4771, షేఖ్ అల్బానీ సహీహుల్ జామి 6011లో సహీ అన్నారు).

## *3- తన ప్రాణాన్ని, ధర్మాన్ని, భార్యబిడ్డల్ని కాపాడుతూ చనిపోవుట*

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పగా విన్నాను అని సఈద్ బిన్ జైద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు:

مَنْ قُتِلَ دُونَ مَالِهِ فَهُوَ شَهِيدٌ، وَمَنْ قُتِلَ دُونَ دِينِهِ فَهُوَ شَهِيدٌ، وَمَنْ قُتِلَ دُونَ دَمِهِ فَهُوَ شَهِيدٌ، وَمَنْ قُتِلَ دُونَ أَهْلِهِ فَهُوَ شَهِيدٌ

**"తన సొమ్మును కాపాడుతూ హత్యచేయబడినవాడు షహీద్, తన ధర్మాన్ని కాపాడుతూ హత్యచేయబడినవాడు షహీద్, తన్ను తాను కాపాడుతూ హత్యచేయబడినవాడు షహీద్, తన భార్యబిడ్డల్ని కాపాడుతూ హత్యచేయబడినవాడు షహీద్".** (అహ్మద్ –అల్ ఫత్ హుర్రబ్బానీ- 14/34, తిర్మిజి 1421, అబూదావూద్ 4772, షేఖ్ అల్బానీ సహీహుల్ జామి 6445లో సహీ అన్నారు).

https://teluguislam.net



## 4- Pleurisy రోగంతో చనిపోవడం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని ఉఖ్బా బిన్ ఆమిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు:

الْمَيِّتُ مِنْ ذَاتِ الْجَنبِ شَهِيد

**"ప్లేరిసీ రోగంలో చనిపోయిన వ్యక్తి షహీద్".** (అహ్మద్ –అల్ ఫత్ హుర్రబ్బానీ– 14/36, తబ్రానీ కబీర్ 881, షేఖ్ అల్బానీ సహీహుల్ జామి 6738లో సహీ అన్నారు).

Pleurisy ని అరబీలో జాతుల్ జంబ్, ఉర్దూలో ఫేఫ్ డే కీ ఝిల్లీ కా వర్మ్ అంటారు. కడుపులో ఒక కురుపు లేదా కంతి మాదిరిగా తయారై ఒక్కోసారి లోపల ఒక్కోసారి బయట పగిలిపోతుంది. (జామిఉల్ ఉసూల్ 2/742).

## 5- సముద్రంలో తలతిరుగుట మరియు అందులో మునిగి చనిపోవుట

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని ఉమ్మె హరాం రజియల్లాహు అన్హా ఉల్లేఖించారుః

الْمَائِدُ فِي الْبَحْرِ الَّذِي يُصِيبُهُ الْقَيْءُ لَهُ أَجْرُ شَهِيدٍ، وَالْغَرِقُ لَهُ أَجْرُ شَهِيدَيْنِ

**"సముద్రంలో తలతిరిగి వాంతి అయినవారికి ఒక షహీద్ పుణ్యమైతే అందులో మునిగిపోయిన వారికి ఇద్దరి షహీదుల పుణ్యం లభిస్తుంది".** (అబూదావూద్ 4772, అర్నావూత్ జామిఉల్ ఉసూల్ 2/742లో హసన్ మరియు అల్బానీ సహీహుల్ జామి6642లో సహీ అన్నారు).

https://teluguislam.net



ఎవరైనా జిహాద్, హజ్, విద్యభ్యాసం మరియు వ్యాపారం లాంటి పుణ్య కార్యాల కొరకు సముద్ర మార్గాన వెళ్ళాడు, అది తప్ప అతనికి వేరే దారి కూడా లేదు అందులో అతనికి తలతిరిగితే ఒక షహీద్ పుణ్యం పొందుతాడు. (మిర్ఖాతుల్ మఫాతీహ్ షర్హ్ మిష్కాతిల్ మసాబీహ్ 7/401).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని రాషిద్ బిన్ హుబైష్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

القَتْلُ فِي سَبِيلِ الله شَهَادَة، وَالطَّاعُونُ شَهَادَة، وَالغَرقُ شهادة، وَالبَطنُ شَهَادَة، وَالحَرقُ شَهَادَة، والسَّيلُ، وَالنُّفَسَاءُ يَجُرُّهَا وَلَدُهَا بِسَرَرِهَا إِلَى الْجَنَّة

**"అల్లాహ్ మార్గంలో హతమవడం షహాదత్, ప్లేగ్ వ్యాధి తో చనిపోవడం షహాదత్, మునిగిపోవడం షహాదత్, కడుపు నొప్పితో చనిపోవడం షహాదత్, కాలి పోవడం షహాదత్, 'సైల్' నీటి ప్రవాహంలో చనిపోవడం షహాదత్, బాలింత స్త్రీలు (ఆ స్థితిలో చనిపోతే) అతని ఆ సంతానం తల్లి నాభిని పట్టుకొని స్వర్గంలో తీసుకెళ్తాడు".** (అహ్మద్ –అల్ ఫత్ హుర్రబ్బానీ- 14/37, తయాలిసీ 582 స్యూతీ జామిఉస్సగీర్ 6177లో అల్బానీ సహీహుల్ జామి4439లో హసన్ అన్నారు).

## *6- కడుపు నొప్పితో లేదా ఏదైనా కట్టడం కూలి చనిపోవుట*

ప్రవక్త ﷺ చెప్పారని అబూ హురైరా رضي الله عنه ఉల్లేఖించారుః

الشُّهَدَاءُ خَمسَةٌ: المَطْعُونُ، وَالمَبْطُونُ، وَالغَرَقُ، وَصَاحِبُ الهَدْمِ، والشَّهيدُ في سبيل الله

**"ఐదు రకాల వారు షహీద్: ప్లేగ్ రోగంతో, కడుపు నొప్పితో, మునిగిపోయి, కట్టడం కూలి చనిపోయినవారు మరియు అల్లాహ్ మార్గంలో చంపబడినవారు".** (బుఖారి 2829, ముస్లిం 1914).

https://teluguislam.net



## 7- కాలిపోయి, గర్భ, బాలంత స్థితిలో స్త్రీ చనిపోవడం

ప్రవక్త ﷺ చెప్పారని, జాబిర్ బిన్ ఉతైక్ ؓ ఉల్లేఖించారుః

الشَّهَادَةُ سَبْعٌ سِوَى الْقَتْلِ فِي سَبِيلِ الله: الْمَقْتُولُ فِي سَبِيلِ الله شَهِيدٌ، وَالْمَطْعُونُ شَهِيدٌ، وَالغَرِيقُ شَهِيدٌ، وَصَاحِبُ ذَاتِ الجَنبِ شَهِيدٌ، وَالْمَبْطُونُ شَهِيدٌ، وَصَاحِبُ الْحَرِيقِ شَهِيدٌ، وَالَّذِي يَمُوتُ تَحْتَ الْهَدْمِ شَهِيدٌ، وَالْمَرْأَةُ تَمُوتُ بِجَمْعٍ شَهِيد

**"అల్లాహ్ మార్గంలో షహీద్ అవడం కాకుండా ఏడు రకాల షహాదత్ ఉందిః అల్లాహ్ మార్గంలో హతమైన వ్యక్తి షహీద్, ప్లేగ్ (plague) వ్యాధి తో చనిపోయిన వ్యక్తి షహీద్, మునిగిపోయిన వ్యక్తి షహీద్, ప్లేరిసీ (pleurisy) రోగంతో మరణించిన వ్యక్తి షహీద్, కడుపు నొప్పితో గతించిన వ్యక్తి షహీద్, కాలిపోయిన వ్యక్తి షహీద్, కట్టడాలు కూలి చనిపోయిన వ్యక్తి షహీద్, 'జమ్అ్'లో మరణించిన స్త్రీ షహీద్".** (మువత్తఅ మాలిక్ 2829, అబూదావూద్ 3111, షేఖ్ అల్బీ సహీహుల్ జామి 3739లో సహీ అన్నారు).

## 8- సిల్ రోగంలో చనిపోవడం

ఉబాద బిన్ సామిత్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః **"సిల్ రోగంతో చినిపోవడం కూడా షహాతద్".** (షేఖ్ అల్బానీ సహీహుల్ జామి 3691లో సహీ అన్నారు).

(ఊపిరితిత్తుల్లో పుండు అయి రక్తం స్రవిస్తుంది, దానిని సిల్ అంటారు, క్షయరోగం అని బహుశా దానినే అనబడుతుంది).